# అంకితము

PLACED ON THE SHELF
Date..........................

ఉ॥ శ్రీలకు నెల్ల నుంకియయి చెన్నలరారెడు
చిన్న తేకూరున్
వేలుపులయ్యు నా కిలను పెంపెసలారగ జన్మనిచ్చి నన్
మేలిమి పెంచె నమ్మయును మేనునుయిచ్చిన తండ్రికిన్
సదా
శీలికి కావ్యమంకితము జేసితి మంగమయంగనాఖ్యకున్

( మరియు గురుదేవులకు )

ఆ॥ మద్దుతేటి గురుడ మ్మా[illegible]
అద్దిరనగ నీకు ముద్దులొలికె
కావ్యకన్య నిత్తు కాంక్షతో నీకు నే
అంకితంబుగొనుము అంజలిడుదు

SRI VENKATESWARA
CENTRAL LIBRARY &
RESEARCH CENTRE,
Acc. ..........
Date..........
TIRUPATI.

( మరియు మా యిలవేలుపునకు )

ఆ॥ శ్రీనివాస నీకు చిత్తశుద్ధి నిపుడు
నవరసాల సాల నాదు కవిత
నర్పణంబుజేతు నంజలి ఘటియింతు
వేగ గొనుము నీవు వేంకటేశ

వ॥ ఇట్లు క్రీడించుచుండ భృగుమహర్షి నందీశ్వరుండు ద్వారంబున నివారించిన నిలుపక ఈశ్వరుని అనుజ్ఞ లేకుండ తన హ్మాపదుంబున గౌరీమహేశ్వరుల నిల్చుకొని నేపగా లోపలికి ప్రవేశించెను. భృగుమహర్షి రాకకు ఈశ్వరుం డుగ్రుండై ప్రళయకాల భైరవుండాయెను.

మ. ఘన యోగీంద్రుల ముందు గర్వమున లోకాధీశులన్
గానకన్
వినయం బేమియు లేకనే వడిమతో విజ్ఞానినం జొచ్చినే
వినుమా మౌనులకు న్నిటుల్ వలువ నీ పిచంబవంతున్
ఇక
న్వాసు నే తెప్పెద వేగమే జనుమికన్ నిన్నో హతం
బొచ్చెదన్

వ॥ భృగువు నిర్లక్ష్య వైఖరితో నిల్చుండగా ఈశ్వరుండు శూలంబు మౌనీంద్రునిపై వేయంబూన పార్వతి అప్డు వచ్చి నివారించగా అప్పుడు భృగుమహర్షి ఈశ్వరుండు తామసుండని యెంచి భూలోకములో నీ విగ్రహమునకు పూజలు జరుగక నీ లింగమునకే పూజలు జరుగుగాక యని శపించి సత్వరముగా వైకుంఠముం జేరబోయెను.

సీ. వైకుంఠపురమందు వైనతేయాదులు
శ్రీహరి పూజలు చేయుచుండ
పాలకడలిలోన పన్నగశాయికి
ఫణిరాజు పదిసూరి ఫణములార్చ

దండకము :- శ్రీ వేంకటేశాయ! లక్ష్మీపతే! నిన్ను వేడంగ నే నెంతవాడనయా! ఆదిన్ అనంతుడవై నీవు మఱ్ఱాకుపై పవ్వళించావుగా! ఓంకార మీవయ్య సృష్టంత నీవయ్య! మీనంబువై వేదముల్ దెచ్చితీవయ్య, తాబేటిరూపాన ఆ మందరాద్రిని నీ వీపునన్ నిల్పితీవేగదా! వారాహరూపంబునన్ ధాత్రి నీ కోర మీపన్ నిలంబెట్టినావుగాదే! భక్తుండు వేడంగ నుగ్రుండవై నారసింహుండవై దైత్యునిన్ జంపి రక్తంబు త్రావి నీ భక్తునిన్ గాచితీవేగదా దైత్యున్ బలిన్ పాతాళ లోకంబునకున్ ద్రొక్కి రాముండవై గొడ్డలిన్ బూనిభూమీశులన్ జంపితే శ్రీరామ రూపంబునన్ రావణునన్ జంపి లోకంబు కల్యాణమున్ జేసితే, కృష్ణుండవై కంసునిన్ జంపితే బుద్ధుండ వయ్యావు కల్క్యవతారంబు దాల్చంగ నుంకించుచున్నావు భూలోకవైకుంఠనామంబునన్ వెంకటాద్రిన్ నుండంగనున్నావు నిన్నెన్న నే నెంతవాడన్ దయాదృష్టి నాపైన బాపయ్య ఓ అయ్యా నా తప్పు మన్నించి నన్నున్ దరిన్ జేర్చు మూర్ఖుండ అజ్ఞాన గాఢాంధకారంబు నందున్నవాడన్ దయాళుండ నీ కెగ్గుజేశాను ఓ దేవదేవా! నమస్తే! నమస్తే! నమః

వ॥ అని శ్రీమన్నారాయణుని మనసారా పూజించి వేవేగ యజ్ఞశాలకు జని జరిగిన వంతయు మునివరులకు సవిస్తారంబుగ దెల్పి యిట్లనియె.

తే,గీ. లేరు నారాయణుని సరివారు లేరు
ఆది మధ్యాంత రహితు డనంత ఘనుడు
సర్వ లోకాల కాధార సార్వభౌము
డతడె కర్త యజ్ఞమునకు మునిపులార

సీ॥ ఏ జంతు వొడగన్న యెలనాగగానరే
అని పెక్కుభంకుల నడిగియడిగి
యే పిట్ట బుక్రకన నా పత్ని జూచితే
అని పెక్కుభంగుల నడిగియడిగి
యే చెట్టు కనుగొన్న నా చెలిన్ జూచితే
అని పెక్కుభంగుల నడిగి యడిగి
యే గుట్ట కనుపింప సిభయాన జూచితే
అని పెక్కుభంగుల నడిగి యడిగి

ఆ. సొలసిన హృదయాన శోకవార్ధిని మున్గు
కలత నంది భీతి పలవరించు
ఆదిలక్ష్మి గాన కడవుల గాలించె
విరహతాపవహ్ని వేడిచేత

వ॥ శ్రీ మహావిష్ణు వీ కతనంబున దిశదిశల గాలించుచు లక్ష్మినామస్మరణంబు జేయుచు ననే కాహోరాత్రంబులు గడిపి విఫలయత్నుండై విసిగి వేసారి చివరకు పుణ్య ప్రదేశంబగు శేషాద్రి జేరి విశ్రమించె.

తే.గీ. అనఘు విష్ణుండు వృషభాద్రి యందు మర్రి
చెట్టునీడ వల్మీకము జేరి విశ్ర
మించుట కనువైన స్థలము నెంచి ప్రీతి
పుట్టుకే లేని దైవంబు పుట్టనుండె

వ॥ ఇట్లు పుట్టలో విశ్రాంతిగ శ్రీహరి యుండగ

వ॥ ఇట్లు గోమాత రోజూ పరాత్పరునకు పాల నిచ్చుచుండెను. యింటికడ పాలు సేపకుండు టెరిగి విస్మయుడై అప్పుడు ఆలకాపరి రాజు సమ్ముఖమున కేగి రాజా! మన కొత్త ఆవు పొదుగు చూచుటకు ఘనముగా నున్నదేకాని క్షీర మిసుమంతయు పిండకున్నది. కారణ మెరుగజాల కున్నామని వాస్తవ మెరుకపరుచగా ధరణీశు డనేక విధంబుల విచారించగా.

ఉ. మాలిమితోడ బట్టితిమి మాన్య సలక్షణ జాతి గోవనిన్
పాల నొకింత నివ్వదట ప్రాప్త విహీనుడ నేమనందు నే
యేలినవాని లోపమని యెంచకదప్పదు యేమి లోపమో
పాలుపశక్యమయ్యెనని భూపతి చింతయు
చేయసాగెడున్.

తే.గీ. అప్పుడా రాజశేఖరు డొప్పుగాను
గోవుపాల నెవ్వండింత కావరమున
దొంగిలించుచున్న అధము తోడితె[illegible]
అట్లు తేవేని నిన్ను నే గీటడంతు

49334

వ॥ అని రాజానతిచ్చిన వల్లెయని ఆలకాపరాలమందను మేపుటకై యధాప్రకార మడవి కేగెను.

ఆ.వె. అడవిలో చరించు నావులమందతో
గోపబాలకుండు గోవువెనుక
పొంచిపొంచి పోయి పొదలయందును దాగి
దొంగ పట్టి నెంచె ప్రోవగాచి

వ॥ ఇట్లాలకాపరి గుప్తచారుని పగిది గోవు నొక కంట కనిపెట్ట నారంభించగా నొకనా డొక వింత సంఘటనను గాంచెను.

ఉ. ఆవుల వీడి దూరముగ నా మధుసూదను గోవుచేరి స
ద్భావన క్షీరమీయ భగవానుడు తృప్తిని గ్రోలుచుండెగా
లావు యొకింత లేక తనలక్ష్మిని వీడ మహావిపత్తు సం
సేవితమయ్యె నన్యులకు చేసిన కర్మఫలంబు తప్పునే!

వ॥ గోవు పుట్టచెంతకు పోయి కన్నములో పాలిడు చుండ గోరక్షకుం డది గాంచి యాక్రోశంబున

శా. కోపావేశ విమూఢ చిత్తవశుడై కొండంత క్రోధంబుతో
పాపాత్ముండగు నా దురాత్ముం డప్పుడున్ పాపంబిపం
చెంచకన్
గోపాలుండు గొడ్డలిన్ విసరగన్ గోమాతకున్
దాపునన్ను
కాపాడంగను పుట్టనుండి వెడలెన్ యా విష్ణుడున్
జిష్ణుడున్

వ॥ గోవిందుడు గోరక్షణార్థమై పుట్టనుండి వెలువడు సందర్భమున ఆలకాపరి కరకు గొడ్డలి విష్ణు శిరంబు దాకి స్రవించుచున్న రక్తప్రవాహము గాంచి ఆలకాపరి మూర్ఛిల్లె.

సీ॥ గొడ్డలి తాకంగ గొబ్బున రుధిరంబు
శిఖరంబుపై చిమ్మి చిలుకుచుండ
శిఖరాగ్రములనుండి శిలలపై దిగజారి
గోమాతపై బడి గోటు యొదవ-

వ॥ ఇట్లు నిరాశ నిస్పృహలతో రాజదంపతులు సతమత మవుచున్న మానసికావేదనను గమనించి మంత్రివరుం డిట్లనియె. మీరీ విధంబున చింతించవలదు. మన కులగురువును రప్పించి మార్గమన్వేషింతుమని కర్తవ్య ప్రబోధమును జేయ సాగె.

కం. చింతల జెందకు కులగురు
చెంతన్ ప్రార్థింప నీకు సిద్ధి లభించున్
చింతన్ దీర్చ సమర్థులు
శాంతిని కలిగించు ఫలము సత్వరమబ్బున్

వ॥ అమాత్యుని సలహామేరకు గులగురువు నాహ్వా

కం. తప్పిదముల బాప గురువు
చప్పున జనుదెంచె సతుకు సౌజన్యమతిన్
వొప్పిదమగు దేవర పని
మెప్పుగ జేయంగదలిచె మేలొనరింపన్

కం. వచ్చిన ముని వరు సేవల
మచ్చికతో రాజురాణి మంత్రిహితైషుల్
యిచ్చ దలిర్పగ సల్పిరి
అచ్చపు దైవోపచార మతులిత భక్తిన్.

వ॥ ఆగంతుక కులగురువయిన శుకమహర్షిని సంతృప్తి పరచి భక్తితో యిట్లనిరి.

తప్ప యితరు లుండరాదని మా రాజశాసనము. నీ వెంత తొందరగా వెళ్ళిన అంత మంచిదని అతనిని పంపివేయ ప్రయత్నించిరి. కాని స్వామి తదేక దృష్టితో పద్మావతిని తిలకించుచూ- సుందరీ! నీ అందము జూడ మునులకైన మన్మథవికారము కలుగకుండునా! నీ రూప లావణ్యము సాక్షాత్తు లక్ష్మిని బోలి యున్నది. నా మనసు నిన్ను విడిపోవ యిచ్చగించుట లేదు. నీయందు సంపూర్ణ ప్రేమ కలిగినవాడ నయిన నన్ను వివాహమాడుమని తన హృదయమునందున్నది వ్యక్తపరచి ఇట్లనియె.

సీ॥ మదిరాక్షి నినుజూచి మరలిపోవుదమన్న
మనసు రాకున్నదే మందగమన
సుందరీ నీ మేని సోయగంబుల గాంచ
సురల మానసములు మరులు గొలుపు
కమలాక్షి నీ వాడి కంటి చూపులతోడ
కాలకంటకుడయిన కదలిపోడె
నీ రూపు నీ చూపు నీ కులుకు నీ పలుకు
నిగమ సాత్త్విక బుద్ధి నీకు గాదె

గీ. ఇతర కన్యల గనరాదు నిందువదన
ప్రేమ జిగురొత్త నను నీవు పెండ్లియాడు
తాళజాలను మదితాపు తాకిడికని
వేగ తీర్చవే యలివేణి ప్రేమమీర.

వ॥ ఓ ఇందీవరాక్షీ! నీ హృదయమందున నాకు కొంత చోటిచ్చి నన్ను నీ వానిగా చేసుకొన వేడుచున్నాను. దయ

వ॥ ప్రభో! నాపై పంతముతో నన్ను నీ దానిగా అంగీకరించనియెడల నా నిర్ణయము విను.

చ॥ తపములు చేసియైన ధనదానము చేసియునైన నేమదిన్
జపములు చేసియైన నిజశక్తిని భక్తిని నిన్ను బట్టుదున్
చపలత చేర నెన్నటికి చంచలచిత్తను కాను మాధవా
కపటిని కాను నా హృదయకౌముది గాంచుము
శ్రీనివాసుడా!

వ॥ అని పద్మావతి మారుని బాణముల కోర్వజాలక మన్మథా! అసమర్థులయిన ఆడవారిపైన నీ మగతనమ్ము జూపింతువా యని.

కం. సిరులిచ్చే తల్లి గలదని
మురిసిన గర్వాంధమతివి మోహావరణన్
పరిగానని అబలలపై
విరిబాణము వేయ సిగ్గు విడియము లేదా!

49334

వ॥ ప్రద్యుమ్నా! మీ తాతగారి కులము స్వచ్ఛమయిన పాలవంటి కులము. అట్టి కులములో మీ తల్లి జనించినది. యామెకు నీవు పుట్టితివి.

ఉ॥ అచ్చపు పాలసంద్రమున కాత్మజ లచ్చిమి నీకు తల్లి తా
నెచ్చటి కేగునో యెరుగ ఇందిర చంచలచిత్త యామెకు
న్నిష్పు పలిర్పు బుట్టితివి ఇంతులపై పగబూని తుంటరీ
గ్రుచ్చెదవేల మానసము కుచ్చితబుద్ధిని పూలబాణముల్

వ॥ ఓరీ ప్రద్యుమ్నా! నాపై పగబూని పతిసమిష్టుంతఁడై
నీ చిలుకల బలగముతో చప్పు తియ్యని విల్లు బ్రయోగించి
పుష్పబాణముల నా వక్షంబు బ్రద్దలు గొట్టి బాధింతువా!
ఇది నీకు పాడియా? ఆనాఁడు ముందువెనుక లాలోచింపక
కాలకంఠునిపై వైరము బూని యత్నించిన నాతని కంటి
మంటలకు దగ్ధుండై అనంగుడవైతివి. అప్పుడే మఱచితివా?
ఏ మహాసాధ్వి కంటిమంటలకు భస్మమయ్యెదవో కదా!

సీ. ఎనలేని మగటిమి ఘనుత నీవని మించి
మిడిసిపాటేలనో గడుసువాఁడ
పగబూని యతివల పంతంబు తోడుత
పలువరించగనేమి పాడియగునె
చిలుకల జవరాలు కడముట్టు విట్టైన
కనికరంబే లేని కఠిన మనసు
వావివరుస లేదు వలరాజ నీకును
తోడబుట్టువునైన తొలగనేల

తే.గీ. తల్లిదండ్రియు గురువునుం తనయుఁడాది
అలరు విల్తుడా నీధాటి కడచిపోరె
కటకటా దయలేని నీ కఠినగుండె
నీతిహీనుడా నీ మేను నేలగూల.

వ॥ ఇట్లు పద్మావతి మకరకేతుని నిందనాడుచు పటి
ధ్యానమునుంచ చెలికత్తియలు యామెను చుట్టుముట్టి నీ విల్లు
పత్రి ఫలహారములు ధరియించెను. మాలో మాటలాడి. ము..

ఉ. ఆ కడగంటి చూపులును ఆ మృదుకోమలదేహ
కాంతియున్
ఆ కుచ కుండలంబులును ఆ ముఖకోమల
చంద్రబింబమున్
ఆ కర పల్లవంబులును ఆ సుగుణంబులు వాక్కులున్
మరిన్
ఆ కురు లందచందములు హాటకగర్భుడు చెప్పనోపునే

కం. కుందనపు బొమ్మ నా పయి
మందుల నే మయినన్ జల్లి మరుల గొలిపెనో
డెందమ్మును సందడి గొని
కుందెను మదనాగ్నికీల కోమలి కొఱకై

వ॥ ఇట్లు శ్రీనివాసుండు చింతానిమగ్న మానసుండై వ్యాకులచిత్తుడై. తనను పద్మావతి చెలికత్తియలు రాళ్ళతో కొట్టిన గాయములతో బాధపడుచుండ వకుళాదేవి కుమారుని గాంచి, నాయనా! వలదన్నా వేటకు వెళ్ళితివి. అయ్యో! నీ సుకుమార దేహమును గాయపరచగా నా దుర్మార్గుల చేతు లెట్లాడెనో గదా యన శ్రీనివాసుం డిట్లనియె.

కం. కంటిని నేనొక లేడిని
ఒంటికి నిగ్గైన పసిమి కాంతుల కాంతన్
జంటగ నా హృదయేశ్వరి
వెంటన్ కొనిరాదలచితి విఫలుడనైతిన్.

వ॥ నాయనా! ఆ లేడి నీ కంటకపోయెనా ఏమి? యని వకుళాదేవి యడుగ శ్రీనివాసుడు అవునమ్మా! కోటి సూర్య ప్రకాశమానమై తేజోసంపద సోయగంబుల దేలుచున్నది.

కం. చన్నులు పువ్వులబంతులు
కన్నులు తెల్లని కలువలు కన్నియ పిడుపుల్
పెన్నేటి ఇసుకతిన్నెలు
కన్నియ నా మనసు దోచె ప్రౌఢత్వ శక్తిన్.

కం. అమ్మా వినవమ్మా మా
యమ్మా ముద్దులొలికెడి యమ్మా పొమ్మా
యిమ్మహిరాజును కన్యను
యిమ్మని అడుగమ్మ వకుల యిలవేల్పమ్మా!

వ॥ అమ్మా! నీవు రామాపురము వెళ్ళి ఆకాశరాజును తన కూతురు పద్మావతిని నా కుమారునికి ఇచ్చి కల్యాణము జేయించుమని కోరుమనగా తల్లి ఇట్లనియె.

కం. వద్దుర నాయన నీకీ
బుద్ధులు పెద్దలతో వియ్యమెట్టుర కుర్రా
యిద్ధర నేలెటి వారల
కు ద్దగుదుమా బాబూ మనకా పసివున్ పట్టూ.

వ॥ నాయనా! అడవులం దాకులలములు తింటూ కాలము గడుపుతున్న మనమెక్కడ! భోగభాగ్యాలతో తుల తూగు మహారాజు లెక్కడ! హంసతూలికా తల్పముపై బరుండెడి వారెక్కడ! కటికనేలలపై శయనించు మనమెక్కడ!

మ. త్రిజగన్మోహను మాతృదేవియగు నుద్దేశ్యంబు ధన్యంబయెన్
నిజదేహంబున మోక్షధామమరయన్ నిత్యానుకంపా నిధిన్
సుజనుల్ నీ శుభ పాదపద్మయుగళిన్ స్తోత్ర ధ్యాన యోగంబులన్
భజనల్ జేసి నిరంతరంబు తరియింపన్ గాంతుమో మాధవా!

వ॥ వైకుంఠా! వాసుదేవా! నీ దివ్యదృష్టివలన నాకు జ్ఞానము ప్రసాదించితివి. పాపభూయిష్ఠంబయిన ఈ ప్రపంచంబునందు ఇంక నేనుండనొల్లనుగాన నాకు ప్రసన్నస్మరహిత పరము ప్రసాదించుమన శ్రీనివాసుండు. అమ్మా! నీకు జన్మ ముండదు. నీవు నా కల్యాణము జేసి స్వర్గాధిష్ఠము ననుభవింపుము. మున్ను నీవు నా కల్యాణము జూడవలయునని కోర్కె యున్నదని నాకెరింగించితివి. కాన నా కల్యాణము చేయించి, చూచి, ఆనందించు మన పుత్రుని కౌగిలించి ప్రస్తుతించి [illegible]ద్దాడి ఇట్లనియె.

ఉ. [illegible]క్కపు చీకటిన్ బడియు జొటిన [illegible]ను చెట్టవట్టియున్
నిక్కపు భక్తి [illegible]మున నిచ్చలు దేలుచు మోహ వాంఛలో
మక్కువ నిన్ను గొల్వ తను మత్తిలి కాయము నిక్కమంచు నే
నొక్క నిమేషమున్ మదిని నొక్కియు వేడను నిన్ను నీశ్వరా!

వైకుంఠవాసుడే వలచినాడమ్మ
నీ కోర కాతడు నిలచినాడమ్మ
రాముడై పుట్టియు రావణున్ జంపి
ప్రేమార సీతనూ ప్రేమించినాడు
కృష్ణుడై పుట్టియు కష్టముల్ బాప
దుష్టకంసుని జంపి దురితంబు బాపె
నిద్రాహారము మాని నిలచాడె తల్లి
నీ దరి కొచ్చునే నీలమేఘుండు
మరి నమ్మి తల్లడిలకే మగసిరి ప్రో
కారుమాటలు కావు కామాక్షి వినవె
నీ చింత తీర్చునే నిజము నామాట
నాసింత సెప్పితా కొంత ఓరితొచ్చు
రాచబాలునకు రానున్నదమ్మా
కాయమా నీ పెండ్లి కల్యాణి కమ్మ
నీ కోర్కెదీరునే కుందనే యింతి
నాకేమి ఇత్తువే నా యమ్మ తెల్పు.

వ॥ అని మాయ యెరుకలసాని గద్దెచెప్పి తనకు పెట్టిన దక్షిణ తాంబూలాదులు ధనకనకవస్తువులన్ని బుట్టనందిడుకొని ధరణీదేవికి నమస్కరించి- అమ్మా! నేను మరలా నీ కూతురు పెండ్లికి తప్పక రాగల. నప్పుడే మెత్తువో తల్లియని మాయ ఎరుకలసాని వెడలిపోయెను. తదనంతరంబు రాణి ఈ వార్త రాజున కెరింగించెను. ఈ కథ ఇట్లుండ అక్కడ వకుళాదేవి రామాకృ.... ప్రయాణమునకు సిద్ధమగుచుండెను.

కం. వచ్చిన మునివరుల గని
ఉచ్చత మీఱగ నరపతి యువిదను తోడై
యిచ్చతో వారిని గోరి
అచ్చపు కనకాసనంబు నాసీనులుగాన్

వ॥ కూర్చుండ నియోగించి వారి పాదంబులు కడిగి శిరంబునం దిడుకొని పన్నీరు చల్లి పుష్ప గంధంబుల పాపంబుల కడనుంచి, పూజించి వినయ విధేయ మానసుండై మునీశ్వరునితో రాజిట్లనియె.

ఆ.వె. కాంత ఒకతె వచ్చి కన్య మా కిమ్మని
రాయబారమాడె రాజెలంగ
వెంకటాచలాన వెలసియున్నారట
వేంకటేశుడంట వేల్పుడంట.

వ॥ స్వామీ! అంతకుమున్దు వేల్పుసాని యొకతె వచ్చి గద్దెం జెప్పి వెళ్ళినది. శ్రీ మహావిష్ణువునకు నీ పుత్రిక మన సిచ్చి కైంకర్యమయినది. రాజా! నీ భాగ్య మేమనవచ్చును. యుగయుగాల తపస్సు చేసినను దర్శనమీయని యా పుణ్య చరితుండు మీ కల్లుడౌట మీ మహాభాగ్యమేయని ఎరుకలసాని సోదిజెప్పి వెడలిపోయినది.

మ. కరుణాసింధులు మాకు పెద్దలు ఘనుల్
కాంతారవాసప్రియుల్
యెఱుగన్ దేడియు లేదు ముజ్జగములన్ దేమేమి
కానున్నదో
మురళీధారియు సాటిరాగలడె మా పుత్రిన్వరించర్హతన్
మఱుగున్ బెట్టకు నిశ్చయమున్ దెలుపుమో మౌనీశ్వరా
వేడుదున్

వ॥ అనిరాజు వినయవిధేయుండై వేడుకొనగా శుక యోగి కొంత తడ వాలోచించి మందహాసంబున నిట్లనియె.

ఉ॥ ఎట్టి తపంబుజేసితివొ యింతటి భాగ్యము కల్గె నీకు నీ
వెట్టివసంబు లోకులకు నిచ్చితివో తొలిజన్మమందు! నీ
కిట్టి ఫలంబు గూడెను మునీంద్రులు గానని
భాగ్యమబ్బె నీ
గుట్టు నెఱింగిమే హరికి కూతురు నిచ్చిన మామవైతివే

వ. ఆహా! ఏమి నీ భాగ్యము! రాజా! సమస్త జంతుజాలములకు తానే ప్రాణమై ప్రకాశించు నా విరాట్ స్వరూపుడే నీ కల్లుడాయెనా! హా స్వామి! ఏమి నీ లీలావిలాస మేమని వర్ణింపనగును.

నీవు యశోదబిడ్డవు పునీత మనంబున ముజ్జగంబులన్
ధీవర ధర్మకోవిదుల దీనజనాళిని మౌనిలోకమున్
కావగ జన్మమెత్తుదువు కంజదళేక్షణా నీ విలాస మీ
సేవకా డే మెఱుంగు! దయసేయవె! ముక్తిని భక్తి
గొల్చెదన్.

హృదయ మానందతరంగంబుల నోలలాడ శీఘ్రగమనంబున శేషాద్రి వాసుడైన శ్రీనివాసుని కడ కేగెను.

తే.గీ. అంత శుకయోగి రాకను వింతగాంచి
సఫల మొనగూర్ప కార్యంబు సత్వరంబు
మౌని కెదురేగి యానంద మానసమ్మున
స్వాగతంబిచ్చె నా శ్రీనివాసుడెలమి.

వ॥ అంత శ్రీనివాసుండు మహర్షిని ఉచితాసనంబున గూర్చుండ నియోగించి, అర్ఘ్యపాద్యాది పూజల నాచరించి, మహాత్మా! నీ రాక వల్ల మా జన్మ తరించినది. మీ వంటి మహాత్ముల నాగమనమున మా గృహము పావనమయ్యె. మీ రాకకు కారణమే యుండునో యన శుకయోగీంద్రుడు నీకు తెలియనిదేమి యుండును! సర్వాంతర్యామివయిన మీ రడిగి తిరి గాన చెప్పెదతప్పదు.

తే.గీ. అనఘ తెల్పెద వినుమయ్య ఆదిపురుష
చెలిమి నాకాశరాజు నీ బలిమి వినియు
కూతునిచ్చు శుభతలంపు ఖ్యాతిగాను
నన్ను బంపెను నిను బిల్వ కన్నతండ్రి,

వ॥ స్వామీ! ఆ రూపురేఖలు, గుణములు వర్ణింప ఆది శేషునకైన తరముగా దనిపించును. ఆమెకు నామెయే సాటి.

కం. గుణనిధియగు పద్మావతి
గుణము లనేకంబు కలవు గోవింద యికన్
గణుతింపమౌను మగువల
మణియై విలసిల్లె ధరను మంగళదేవా.

